# పద్మశ్రీ ఎస్వీ రామారావు గారిని ఘనంగా సన్మానించిన టాన్టెక్స్



తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వారి తెలుగు సాహితి వేదిక నిర్వహించిన 20వ "నెల నెలా తెలుగు వెన్నెలా కార్యక్రమం స్థానిక కోకిల ఇండియన్ రెస్టారెంట్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది సాహితీ ప్రియులు హాజరయ్యారు. ఈ సమావేశానికి పద్మశ్రీ ఎస్.వి. రామారావు గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. మొదట నందివాడ ఉదయ భాస్కర్ గారు స్వీయ కవిత చదివి వినిపించారు. తర్వాత చంద్ర కన్నెగంటి గారు తెలుగులో కవిత్వంలోని కొన్ని విశేశాలను సభికులకు వివరించారు. తదుపరి సురేష్ మండువ కొత్త గాలి కవితా సంపుటి సభికులకు వివరించారు. తదుపరి సురేష్ మండువ కొత్త గాలి కవితా సంపుటి సభికులను ఆకట్టుకుంది. తర్వాత లక్ష్మీనాగ్ సూరిబొట్ల గారు ఉగాది కవిత వినిపించారు. తోటకూర ప్రసాద్ గారు ముఖ్య అతిధి






ఎస్.వి. రామారావు గారిని సభకు పరిచయం చేశారు. మొదట రామారావు గారు స్వీయ కవితలు చదివి వినిపించారు. తదుపరి ప్రముఖ వ్యక్తులైన నార్ల వెంకటేశ్వర రావ్, ఆచార్య సంజీవ్ దేవ్, మాదవపెద్ది గోఖలె మరియు కొడవటిగంటి కుటుంబ రావ్ గార్లతో తనకున్న అనుబంధాన్ని సభికులతో పంచుకున్నారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించిన అనంత్ మల్లవరపు తెలుగు భాషలో ఈతరం పిల్లలతో మాట్లాడవలసిన ఆవశ్యకతను తెలియ చేశారు. ముఖ్య అతిథిని శ్యామల రుమాల్ల, శాంత పులిగండ్ల, పూర్ణ నెహ్రూ గారు శాలువతో సత్కరించగా, టాంటెక్స్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎం.ఎస్. రెడ్డి పుష్ప గుచ్ఛంతో, సాహితీ వేదిక కార్యవర్గం జ్ఞాపికతో సత్కరించారు. ఎం.వి.ఎల్. ప్రసాద్ గారి వందన సమర్పనతో కార్యక్రమం ముగిసింది.

# నెలనెలా తెలుగు వెన్నెలలో కవితా గానం



డల్లాస్: స్థానిక కోకిల ఇండియన్ రెస్టారెంట్‌లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వారి తెలుగు సాహితీ వేదిక నిర్వహించిన 20వ నెలనెలా వెన్నెల కార్యక్రమంలో పలువురు తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత నైరూప్య చిత్రకారుడు, పద్మశ్రీ ఎస్.వి.రామారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

సురేష్ మండువ, నందివాడ ఉదయ భాస్కర్, లక్ష్మీనాగ్ సూరిబొట్ల కవితా గానం చేశారు. తెలుగు కవిత్వం ప్రత్యేకతను చంద్ర కన్నెగంటి వివరించారు. ఎస్.వి.రామారావు మొదట స్వీయ కవితా గానం చేసి, తరువాత తెలుగు సాహితీ ప్రముఖులతో తనకున్న అనుబంధాన్ని వివరించారు.




తానా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తోటకూర, టాంటెక్స్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎం.ఎస్.రెడ్డి, ఎం.వి.ఎల్. ప్రసాద్, అనంత్ మల్లవరపు, శ్యామల రుమాళ్ల, శాంత పులిగడ్డ, పూర్ణ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్ లో వైభవంగా నెల నెలా తెలుగు వెన్నెల



తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ వారి తెలుగు సాహితి వేదిక నిర్వహించిన 20 వ "నెల నెలా తెలుగు వెన్నెల" కార్యక్రమం స్థానిక కోకిల ఇండియన్ రెస్టారెంట్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది సాహితీ ప్రియులు హాజరయ్యారు. ఈ సమావేశానికి పద్మశ్రీ ఎస్.వి. రామారావు గారు ముఖ్య అతిధి గా విచ్చేశారు. మొదట నందివాడ ఉదయ భాస్కర్ గారు స్వీయ కవిత చదివి వినిపించారు. తరువాత చంద్ర కన్నెగంటి గారు తెలుగులో కవిత్వం లోని కొన్ని విశేశాలను సభికులకు వివరించారు. తదుపరి సురేష్ మండువ కొత్త గాలి కవితా సంపుటి సభికులను ఆకట్టుకుంది. తరువాత లక్ష్మినాగ్ సూరిబొట్ల గారు ఉగాది కవిత వినిపించారు. తోటకూర ప్రసాద్ గారు ముఖ్య అతిధి ఎస్.వి. రామారావు గారిని సభకు పరిచయం చేశారు.



మొదట రామారావు గారు స్వీయ కవితలు చదివి వినిపించారు. తదుపరి ప్రముఖ వ్యక్తులైన నార్ల వెంకటేశ్వర రావ్, ఆచార్య సంజీవ దేవ్, మాదవపెద్ది గోఖలె మరియు కొడవటిగంటి కుటుంబ రావ్ గార్ల తో తనకున్న అనుబంధాన్ని సభికులతో పంచుకున్నారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించిన అనంత్ మల్లవరపు తెలుగు భాషలో ఈతరం పిల్లలతో మాట్లాడవలసిన ఆవశ్యకతను తెలియ చేశారు. ముఖ్య అతిధిని శ్యామల రుమాల్ల, శాంత పులిగండ్ల , పూర్ణ నెహ్రూ గారు శాలువతో సత్కరించగా, టాంటెక్స్ ఉపాధ్యకుడు ఎన్.ఎం.ఎస్. రెడ్డి పుష్ప గుచ్చంతో , సాహితీ వేదిక కార్యవర్గం జ్ఞాపికతో